నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

మంగళవారం 20 జూన్ 2023 | JAGTIAL | పేజీలు : 12
TUESDAY, JUNE 20, 2023 | | PAGES


## హరిత తెలంగాణే సర్కారు లక్ష్యం

సారంగాపూర్: అటవీ ప్రాంతంలో మొక్కలు నాటుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ వసంత, కలెక్టర్ యాస్మిన్‌బాషా

- 273 కోట్ల మొక్కలు నాటి రికార్డు నెలకొల్పాం
- ఓట్ల కోసం ఎవరూ మొక్కలు నాటరు
- పర్యావరణ పరిరక్షణ కోసం చర్యలు • మంత్రి కొప్పుల ఈశ్వర్
- హరిత దినోత్సవంలో పాల్గొన్న అమాత్యుడు
- సారంగాపూర్ అటవీ ప్రాంతంలో హరితహారం
- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ బాషా

.. 2లో



## జీవకోటికి చెట్టే ఆధారం

- గ్రీన్ చాలెంజ్‌లో విరివిగా మొక్కలు నాటాలి
- వాటిని సంరక్షిస్తున్న వారికి అభినందనలు
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధరలో తెలంగాణ హరితోత్సవం

.. IVలో

గంగాధర: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు, అధికారులు





.. 8లో

## పచ్చని పండుగ

- ఊరూరా ఘనంగా హరితోత్సవం • ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- మొక్కలు నాటి నీళ్లు పోసిన ప్రముఖులు
- ధర్మపురి, సారంగాపూర్ మండలాల్లో పాల్గొన్న మంత్రి కొప్పుల
- హాజరైన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ బాషా

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లెలు, పట్టణాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే స్థలాలను ముగ్గులు వేసి అందంగా ముస్తాబు చేశారు. ప్రముఖులు పాల్గొని మొక్కలు నాటి, నీళ్లు పోశారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఏటా విజయవంతంగా నిర్వహిస్తుండడంతో పచ్చదనం పెరిగిందని ఈ సందర్భంగా వారు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని పిలుపునిచ్చారు. కాగా, ధర్మపురి, సారంగాపూర్ మండలాల్లో జరిగిన హరితోత్సవానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు. సారంగాపూర్‌లో మంత్రితో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ భాషా పాల్గొని మొక్కలు నాటారు.

- జగిత్యాల, జూన్ 19(నమస్తే తెలంగాణ)




## సకల వసతుల సర్కారు విద్య

### విద్యారంగంలో విప్లవం

- స్వరాష్ట్రంలో రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి
- ఎడ్యుకేషన్ హబ్‌గా ఉమ్మడి జిల్లా
- జిల్లాకో మెడికల్ కాలేజీ.. నాలుగు జిల్లాల్లో 550 సీట్లు
- 'మన ఊరు -మన బడి'తో సమూలమార్పులు
- కోట్లాది రూపాయలతో పాఠశాలలకు కొత్త రూపు
- కార్పొరేట్‌కు దీటుగా వసతులు.. ఇంగ్లిష్ మీడియం బోధన
- సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు
- నేడు విద్యా దినోత్సవం

..మధ్యపేజీలో



శిథిలావస్థకు చేరిన భవనాలు.. ప్రహరీలు లేక ఆవరణలో సంచరించే పశువులు, పందులు.. భయంభయంగా చదువులు.. మూత్రశాలలు లేక బాలికల అవస్థలు.. వంట గది లేక మధ్యాహ్న భోజనం వండేందుకు ఇక్కట్లు.. తాగునీటి వసతి లేక తిప్పలు.. విద్యుత్ సౌకర్యం లేక తరగతి గదుల్లో చీకట్లు.. ఇలా నాడు పాలకుల నిర్లక్ష్యం, వసతుల లేమితో కుదేలైన విద్యారంగం, స్వరాష్ట్రంలో బలోపేతమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో జీవం పోసుకున్నది. కోట్లాది రూపాయల నిధులతో సకల వసతులు సమకూర్చుకొని కార్పొరేట్‌కు దీటుగా తయారైంది. 'మన ఊరు– మన బడి'తో ఎవరూ ఊహించనంతగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. ఇంకా ఇంగ్లిష్ మీడియంతోపాటు డిజిటల్ బోధన అందిస్తుండగా, ఏటా ఉత్తీర్ణత శాతం పెరుగుతున్నది. ఫలితంగా ఏయేటికాయేడు ప్రవేశాల కోసం పోటీ నెలకొంటున్నది. మరోవైపు ఈ తొమ్మిదేండ్ల కాలంలో పెద్ద ఎత్తున గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్, డిగ్రీ గురుకుల కాలేజీలు ఏర్పాటయ్యాయి. జూనియర్, డిగ్రీ కాలేజీల్లోనూ మౌలిక వసతులు సమకూరాయి. కొత్తగా నాలుగు జిల్లాలో వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా ఉమ్మడి జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారి, కేజీ టూ పీజీ దాకా ఇక్కడే చదువుకునే అవకాశం ఏర్పడింది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం నిర్వహిస్తుండగా, విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై 'నమస్తే' కథనం..

- జగిత్యాల, జూన్ 19 (నమస్తే తెలంగాణ)



## పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం

.. 2లో

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం హరితహారం
- టీఆర్‌నగర్ చిట్టడవి జిల్లాకే తలమానికం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

## హరితహారానికి అంకితమవుదాం

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు

.. 2లో